# 8 చెప్పుకోండి చూద్దాం!

**నేపథ్యం:**
మీ ఇల్లు- పాఠశాల- పరిసరాలలోని చెట్లను గమనించి చూడండి. వాటి పేర్లను ఉపయోగాలను గురించి మీ తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

చేదు గుణాలను కలిగున్నా
మంచి గాలి నందించేది
ఉగాది పచ్చడిలో విధిగా
ఉంటానంటూ వచ్చేది ఏది ?





మండుటెండలో మధుర రసాలను
మెండుగా అందించేది
శుభకార్యాలకు మన గుమ్మాలకు
తోరణాలుగా నిలిచేది
ఏది ?



అన్నం తినగా ఆకులను
ఆకలి తీరగ ఫలాలను
ప్రేమగా అందించేది
పెరటిలోనూ మొలిచేది
ఏది ?

YOGTMD

[illegible]

## I. వినండి-సంభాషించండి.

1. చెట్లనుండి మనకు ఏమేమి లభిస్తాయి?
2. చెట్లు ఏయే జీవులకు ఎలా ఆశ్రయాన్ని ఇస్తున్నాయో తెలియజేయండి.
3. గింజల ద్వారా పెరిగేవి, టెంకల ద్వారా పెరిగేవి, మొక్కలు నాటడం ద్వారా పెరిగే చెట్లను గురించి సంభాషించండి.

## II. కొత్త పదాలు నేర్చుకుందాం.

విధిగా = తప్పనిసరిగా; మధుర = తీయని;
మెండుగా = ఎక్కువగా
పెరడు = ఇంటి ఆవరణలోని వెనుక భాగం.

## III. చదవండి-చెప్పండి-రాయండి.

### అ. సరియైన సమాధానం గుర్తించి రాయండి.

1. చేదు గుణాలను కలిగి ఉండే చెట్టు.
   (అ) రావి (ఆ) వేప
   (ఇ) జామ (ఈ) నేరేడు
2. శుభకార్యాల్లో గుమ్మాలకు కట్టేవి.
   (అ) మామిడాకులు (ఆ) అరిటాకులు
   (ఇ) వేపాకులు (ఈ) చింతాకులు
3. అన్నం తినడానికి ఉపయోగించే ఆకులు.
   (అ) తామరాకులు (ఆ) రావాకులు
   (ఇ) అరిటాకులు (ఈ) మామిడాకులు

### ఆ. ఒక్కొక్క వాక్యంలో జవాబులు రాయండి.

1. ఎండాకాలంలో మధుర ఫలాలు అందించునదేది ?
2. ఆకలి తీరే పండ్లను ఇచ్చే చెట్టు ఏది ?

### ఇ. మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి.

1. వేప ఉపయోగాలు రాయండి.
2. మామిడి మనకు ఎన్ని విధాలుగా ఉపయోగపడుతున్నది ?



3. పెరటిలో పెంచుకొనే మొక్కల పేర్లను రాయండి.

## IV. భాషావగాహన :

### అ. సొంతవాక్యాల్లో ఉపయోగించండి.

1. మండుటెండ 2. తోరణాలు

### ఆ. వ్యతిరేకపదాలు రాయండి.

1. చేదు X 2. మంచి X
3. ప్రేమ X

### ఇ. గీతగీసిన పదాలు ఏ భాషాభాగాలో రాయండి.

1. మంచి గాలి నందించేవి చెట్లు.
2. మధుర రసాలను మెండుగా అందించేవి.
3. మన గుమ్మాలకు తోరణాలుగా నిలిచేది.
4. పెరటిలో మొలిచేది అరటి చెట్టు.

### ఈ. కాలాలను గుర్తించండి.

1. ఉగాది పచ్చడిలో వేపపూవు వేశారు.
2. పంచాంగ శ్రవణం సాయంత్రం జరుగబోతుంది.
3. గుమ్మాలకు తోరణాలు కడుతున్నారు.